www.siridaily.com
తెలుగు డిజిటల్ న్యూస్
# సిరి
...People Voice
ఆదివారం | ఫిబ్రవరి 9, 2025 | సంపుటి-1 | సంచిక-59 | పేజీలు-8



# కుదేలైన 'రియల్' వ్యాపారం!

## ఏడాదిగా జాడలేని క్రయవిక్రయాలు

కొంతకాలంగా రియల్ ఎస్టేట్ రంగం దారుణంగా పడిపోయింది. పెట్టుబడులు పెట్టిన వారు ఆర్థిక ఇబ్బందుల్లో నలిగిపోతుండగా అదే రంగాన్ని నమ్ముకుని ఏజెంట్లుగా వ్యవహరిస్తున్న వారు ఖర్చులకు కూడా డబ్బులు దొరక్క విలవిలలాడుతున్నారు. పూర్తిగా ఇదే వృత్తిపై ఆధారపడిన కొందరు ఏజెంట్లు తమ కుటుంబాలను పోషించడానికి అప్పుల భారిన పడుతున్న ఘటనలు సైతం కనిపిస్తున్నాయి. మరో ఏడాది పాటు పాటు రియల్ రంగం కోలుకునే పరిస్థితులు కనిపించడం లేదని విశ్లేషకులు భాచిస్తున్నారు. అప్పటి వరకు ఈ రంగంపై ఆధారపడిన వారికి కష్టాలు తప్పవనేది చాలామంది అభిప్రాయం.
- (ప్రత్యేక ప్రతినిధి, సిరిన్యూస్)

2

కొనేవారు లేక ఇబ్బందులు
విలవిల్లాడుతున్న ఏజెంట్లు
హైడ్రా హల్‌చల్‌తో బిల్డర్ల గుబులు
కుంటలు, చెరువుల వద్ద నిలిచిపోయిన నిర్మాణాలు
కొనేందుకు జంకుతున్న వినియోగదారులు

# దిగివచ్చిన వెస్లీ యాజమాన్యం

## వెస్లీ డయాసిస్ ట్రెజరీని కలిసిన బాధితులు

**రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లింపుకు అంగీకారం**
**త్వరలో చెల్లించకపోతే బంద్‌కు సిద్ధమంటున్న బాధితులు**
**సిరి దినపత్రిక కృషిని అభినందించిన వృద్ధులు**

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

ఏళ్ళ తరబడి వేచి చూస్తున్న గ్రాట్యుటీకి మోక్షం లభించనుంది..సీఎస్ఐ డయాసిస్ పరిధిలోని వెస్లీ విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులుగా, ఉద్యోగులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన వారికి అందాల్సిన గ్రాట్యుటీని ఇవ్వకుండా సతాయింపులకు గురి చేస్తున్న విషయాన్ని సిరి దినపత్రికలో వెస్లీ ఉద్యోగుల గ్రాట్యుటీకి ఎగనామం...30 శాతం చెల్లింపుతో దగా చేస్తున్న యాజమాన్యం.. అనే శీర్షికన కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లాలోని వెస్లీ విద్యాసంస్థలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 యూనిట్లలో సిరి కథనం హల్‌చల్ సృష్టించింది. దీంతో అన్ని యూనిట్లలో ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి సిద్ధమయ్యారు. శనివారం కొందరు బాధితులు నేరుగా డయాసిస్ ట్రెజరర్ విమల్ సుకుమార్‌ను కలిసి చర్చించారు. దీంతో స్పందించిన ఆయన త్వరలోనే అందరికి గ్రాట్యుటీ చెల్లించడానికి సిద్దంగా ఉన్నట్లు తెలిపినట్లు బాధితులు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు సిరి ప్రతినిధితో మాట్లాడుతూ తాము ఎన్నో ఏళ్ళ నుండి గ్రాట్యుటీ కోసం ఎదురుచూస్తున్నామని, తమ బాధలను అర్థం చేసుకొని పతాక శీర్షికలో కథనాన్ని ప్రచురించడం వల్ల యాజమాన్యం దిగివచ్చిందని, ఇదంతా సిరి పత్రిక కృషి ఫలితమేనని అభినందించారు. ఒకవేళ యాజమాన్యం గ్రాట్యుటీ త్వరలో చెల్లించని పక్షంలో తామంతా డయాసిస్ పరిధిలో ఒక్కరోజు బంద్ నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.


సిరి
WESLEY Co-Ed HIGH SCHOOL
వెస్లీ ఉద్యోగుల గ్రాట్యుటీకి ఎగనామం!
30 శాతం చెల్లింపుతో దగా చేస్తున్న యాజమాన్యం

ఈనెల 4వ తేదీన సిరి పత్రికలో ప్రచురించిన కథనం..





సిరి ఎఫెక్ట్

# డంపింగ్ యార్డ్ ఎత్తేయాల్సిందే..!



నాల్గవ రోజు కొనసాగిన నిరసనలు
నల్లవల్లి గ్రామస్తులకు సిపిఎం మద్దతు
మట్టి రోడ్డు పనులు పూర్తి

2

# ధర వెలవెల.. రైతులు విల విల

2

# కుదేలైన రియల్ వ్యాపారం !

**ఏడాదిగా జాడలేని క్రయవిక్రయాలు**
**కొనేవారు లేక ఇబ్బందులు**
**విలవిల్లాడుతున్న ఏజెంట్లు**
**హైడ్రా హల్‌చల్‌తో బిల్డర్ల గుబులు**
**కుంటలు, చెరువుల వద్ద నిలిచిపోయిన నిర్మాణాలు**
**కొనేందుకు జంకుతున్న వినియోగదారులు**

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్)

ఉమ్మడి మెదక్ జిల్లాలో కరోనా తర్వాత గత రెండేళ్ల క్రితం రియల్ వ్యాపారం జోరుగానే కొనసాగింది. అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రియల్ వ్యాపారం ఒక్కసారిగా పడిపోయింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రియల్ రంగం జోరందుకుంటుందని భావించినా పరిస్థితులు ఇందుకు భిన్నంగా మారిపోయాయి. చాలా మంది రియల్ వ్యాపారులు పెట్టుబడులు పెట్టి చేతులు కాల్చుకున్నారు. కాంగ్రెస్ సర్కార్ హైడ్రాను ఏర్పాటు చేసి అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుండగా ఒక్కసారిగా కొనుగోలుదారుల్లో భయం నెలకొంది. దీంతో ప్లాట్లు, అపార్టుమెంట్లు కొనుగోళ్లు లేక చతికిలపడిపోయింది. అంతేగాకుండా బిల్డర్లు సైతం తమ నిర్మాణాలను నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**హైడ్రా ప్రభావం...పడిపోయిన వ్యాపారం..**

ఉమ్మడి జిల్లా హైదరాబాద్‌కు సమీపంగా ఉండడం, జాతీయ రహదారులు కలిగి ఉన్నందున రియల్ వ్యాపారం జోరుగా సాగింది. వందల సంఖ్యలో వెంచర్లు వెలిశాయి. పాట్లతో పాటు జిల్లాల్లోని వ్యవసాయ భూములకు కూడా డిమాండ్ పెరిగింది. ముఖ్యంగా హైదరాబాద్, కామారెడ్డి, రంగారెడ్డి ప్రాంతాల నుంచి బడా వ్యాపారులు, శ్రీమంతులు వచ్చి జిల్లాలోని చాలా ప్రాంతాలలో వ్యవసాయ భూములకు కొనుగోలు చేయడం వల్ల డిమాండ్ పెరిగింది. మార్కెట్ బాగుందని ఇక్కడి వ్యాపారులు భారీ పెట్టుబడులు పెట్టారు. కరోనా దెబ్బకు మూడేళ్ళ క్రితం రియల్ వ్యాపారం కుదేలైంది. ఆ తర్వాత కాస్త వుంజుకున్నా ఏడాదిగా మళ్ళీ వడిపోయింది. ఎన్నికల తర్వాత నెమ్మదిగా కోలుకుంటుందని అందరూ భావించారు. కానీ అలాంటి పరిస్థితులు మాత్రం ప్రస్తుతానికి కనిపించడం లేదని ఈ రంగంలో ఉన్న పలువురు చెబుతున్నారు. జిల్లాల్లో రియల్ రంగం కోలుకోవాలంటే ముందుగా హైదరాబాద్లో వుంజుకోవాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా కొనసాగుతున్న యుద్ధాలు, ఆర్థికమాంద్యం తదితర కారణాలు హైదరాబాద్లో రియల్ రంగం పుంజుకోవడానికి అడ్డుగా మారుతున్నాయి. మరో ఏడాది గడిస్తే గానీ ఏమీ చెప్పలేమనేది వ్యాపారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలావుండగా జంటనగరాలు, ఉమ్మడి జిల్లా శివారు ప్రాంతాల్లో హైడ్రా సృష్టిస్తున్న హల్‌చల్ అంతాఇంతా కాదు. అక్రమార్కుల నిర్మాణాలను కూల్చివేస్తుండడంతో వారిని నమ్మి కొనుగోలు చేసిన మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డారు. దీంతో కొత్తగా ఈ ప్రాంతాల్లో కొనుగోలు చేయాలంటే వెనకడుగు వేస్తున్నారు. హైడ్రా నుంచి ఎన్‌వోసీ తీసుకువస్తేనే కొనుగోలు చేస్తామని ఖరాఖండిగా వినియోగదారులు చెబుతున్నారు.

**కష్టాల్లో వ్యాపారులు, ఏజెంట్లు..**

వ్యాపారంలో క్రయవిక్రయాలు తగ్గుముఖం పట్టడంతో రియల్ పెట్టుబడులు పెట్టిన వ్యాపారులు లబోదిబోమంటున్నారు. ఒక దశలో ప్లాట్లు, భూముల ధరలు పెరగాల్సిన ధరల కంటే ఎక్కువగానే పెరిగాయి. ఇంకా పెరగవచ్చనే అంచనాలతో చాలామంది పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు అమ్ముడుపోక ఇబ్బందులు వడుతున్నారు. ఇదిలావుండగా కొనుగోలుదారుడికి, అమ్మకందారుడికి మధ్యవర్తిత్వం చేసే ఏజెంట్లు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వందల సంఖ్యలో ఉన్నారు. దీనినే వృత్తిగా చేసుకుని జీవిస్తున్నారు. వారంతా క్రయవిక్రయాలు లేక ఆర్థికంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వారిలో చాలామంది కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సిన పరిస్థితుల్లో ఉన్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నాయి. పరిస్థితులు మారితే బాగుంటుందని వారు ఆశిస్తున్నారు.

# ధర వెలవెల.. రైతులు విల విల

## మళ్లీ నష్టాల బాటలో టమాట రైతు

**- కిలో ఐదు రూపాయలని మించని ధర**
**- పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితి**
**- పొలంలో కోయకుండా వదిలేసిన రైతులు**
**ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల విజ్ఞప్తి**





ఝరాసంగం ఫిబ్రవరి 8 సిరి న్యూస్:

ఇంతకన్నా అన్నదాతలకు దుర్భరసితి ఉంటుందా వేల రూపాయలు పెట్టుబడి పెట్టి మూడు నెలలు కష్టపడి పండిస్తే టమాట ఇచ్చిన ఫలితం ఇది కారణం ధర లేకపోవడం 20 కిలోల పెట్టే 100 నుండి 120 రూపాయలు పలుకుతుంది అంటే కిలో ఐదు రూపాయల చొప్పున పోతున్నట్లు లెక్క ధర లేక టమాటలను తెంపలేక పంట పొలంలోనే రైతులు వదిలేస్తున్నారు. ఝరాసంగం మండల పరిధిలో బోరేగావ్, బొప్పన్ పల్లి, జీర్లపల్లి, జూనేగవ్,కుప్పనగర్, కక్కారవాడ, ఎడాకులపల్లి, చిలమామిడి,ఝరాసంగం గ్రామాలలో రైతులు తన పంట పొలాల్లో టమాటా సాగును అధిక సంఖ్యలో సాగు చేశారు. ప్రస్తుతం పంట చేతికి వస్తున్న సమయానికి సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు దిగులు చెందుతున్నారు.ఈ నెల రోజుల నుండి టమాట పంటకు సరైన ధర లభించడం లేదు దీంతో రైతులు చేతికి వచ్చిన పంటను చేన్లోనే వదిలేస్తున్నారు కొన్నిచోట్ల పారపోస్తున్నారు. కనీసం పంటను సాగు చేసేందుకు అయిన ఖర్చు కూడా రావడం లేదు దీంతో రైతులను పంట చేనులోనే వదిలేస్తున్నారు ప్రస్తుతం మార్కెట్లో కిలో ధర ఐదు రూపాయలు మాత్రమే పలుకుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వ్యవసాయ కూలీలను పెట్టి టమాట పంటను తెంపుతే కూలీలు కూడా వెళ్లడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకొని టమోటా ధరకు సరైన ధర కల్పించాలని రైతులు వాపోతున్నారు.

**- రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి....**

**- తెలుగు శేఖర్ రైతు (బొరేగావ్ గ్రామం)...**



ఝరాసంగం మండల పరిధిలోని బొరేగావ్ గ్రామానికి చెందిన తెలుగు శేఖర్ తన రెండు ఎకరాల పొలంలో టమాటా పంటను సాగు చేశాడు. పంట దిగుబడి బాగా ఉన్నప్పటికీ టమాటా పంటకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల పెట్టిన పెట్టుబడి లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.టమాట రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు.

# డంపింగ్ యార్డ్ ఎత్తేయాల్సిందే..!

**నాల్గవ రోజు కొనసాగిన నిరసనలు**
**నల్లవల్లి గ్రామస్తులకు సిపిఎం మద్దతు**
**మట్టి రోడ్డు పనులు పూర్తి**

గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 8(సిరి న్యూస్)ః



డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో నిరసన కార్యక్రమాలు నాల్గవ రోజు కొనసాగాయి. గుమ్మడిదల మండలంలోని ప్యారా నగర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ కు మట్టిరోడు పోలీస్ బందోబస్తు మధ్య ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్డుకు ఇరుపక్కల సిమెంటు పలకలను ఏర్పాటు చేస్తున్నారు. నాలుగో రోజు కూడా మండలంలో పోలీస్ పహారా కొనసాగుతోంది. డంపింగ్ యార్డ్ ఏర్పాటను గుమ్మడిదల మండలం మొత్తం వ్యతిరేకిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం పోలీస్ సహారా తో పనులు మాత్రం జరుగుతూనే ఉన్నాయి. గుమ్మడిదల మండలం తో పాటు నర్సాపూర్ మండలం ప్రజలు డంపింగ్ యార్డ్ ను వ్యతిరేకిస్తున్నారు.

**నల్లవల్లి గ్రామస్తులకు మద్దతుగా సిపిఎం పార్టీ..**

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న నల్లవల్లి గ్రామస్తులకు శనివారం సిపిఎం పార్టీ సంఘీభావం తెలిపింది వారికి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జయరాజు, జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు రాజయ్య మాణిక్ నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, వాజిదాలి పాల్గొన్నారు.



**గుమ్మడిదల మండలం మరో జవహర్ నగర్‌గా మారుస్తారా..**

ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు జరుగుతే గుమ్మడిదల మండలం మరో జవహర్‌నగర్ గా మారుతుందని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు శాశ్వతంగా రద్దు చేయాలని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**అన్ని పార్టీల నాయకులు పూనుకోవాలి..**

ఎవరి హయాంలో డంపింగ్ యార్డ్ కు పర్మిషన్ ఇచ్చారన్నది ముఖ్యం కాదని ప్రస్తుతం పనులను నిలిపివేసి దశగా అన్ని పార్టీల నాయకులు పూనుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. పార్టీల మీద ఉన్న కోపాలతో డంపింగ్ యార్డ్ నిలిపివేతకు పాల్గొనలేక పోతున్నారు. అన్ని పార్టీలు అఖిలపక్షంగా ఏర్పాటు జరిగి డంపింగ్ యార్డ్ పనులను శాశ్వతంగా రద్దు చేసే దిశగా ప్రతి నాయకుడు పాటుపడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సహకరించని పక్షంలో ఎన్నికల సమయంలో ప్రతి నాయకుని ప్రశ్నించి తీరుతామని నల్లవల్లి, ప్యారా నగర్ గ్రామస్తులు ముక్తకంఠంతో వాపోతున్నారు.

**డంపింగ్ యార్డ్‌కు వెళ్ళడానికి మట్టి రోడ్డు పూర్తి..**

గుమ్మడిదల-నర్సాపూర్ ప్రధాన రహదారి నుండి డంపింగ్ యార్డ్ కు పోయే మట్టి రోడ్డు పనులు పూర్తయినాయి. భారీ వాహనాలను పెట్టి రోడ్డు పనులను పూర్తి చేస్తూ రోడ్డుకు రెండు ప్రక్కల అడవి ప్రాంతం అయినందున పలకలతో ప్రహరీ గోడను ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన రహదారికి రిజర్వు ఫారెస్ట్ అనుమతి మాత్రం ఇవ్వలేదు డంపింగ్ యార్డ్ కు మాత్రం రోడ్డుకు అనుమతి ఎలా ఇచ్చిందని మండల ప్రజలు అడుగుతున్నారు. వందలాది మందికి మేలు జరిగే ప్రధాన రహదారికి మాత్రం రోడ్డుకు అనుమతి ఇవ్వలేదు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు నష్టం జరిగే డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు మాత్రం రిజర్వ్ ఫారెస్ట్ అధికారులు రోడ్డుకు మాత్రం అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు.



# నేటి రాశి ఫలాలు

**మేషరాశి..**

మీ ఆధ్యాత్మిక బుద్ధి, మీకు ఒక ఆశీర్వాదమే, ఎందుకంటే, కనపడకుండా అది మిమ్మల్ని ఎన్నెన్నో దుష్ట స్వభావాలనుండి కాపాడుతుంది. అవి , సందేహం, నిరాశ, అవిశ్వాసం, దురాశ తో కూడిన అహంకారం ఇంకా ఈర్ష్య. ఈరోజు మీరు డబ్బు సంబంధిత సమస్యలను ఎదురుకుంటారు.కావున మీరు మీకు నమ్మకమైనవారిని సంప్రదించండి. స్నేహితులతోను, కుటుంబ సభ్యులతోను ఒక సాయంత్రం గడపడానికి ఒక ప్లాన్ ని నిర్వహించండి. మిప్రియమైనవారు ఈరోజు మీరుచెప్పేదివినకుండా వారికీ అనిపిస్తున్నది చెప్తారు.ఇది మీకు కొంతవిచారాన్ని కలిగిస్తుంది. ఈరాశికి చెందినవారికి మీకు మీకొరకు ఈరోజు చాలా సమయము దొరుకుతుంది. మీరు ఈ సమయాన్ని మీకోర్కెలు తీర్చుకోడానికి,పుస్తకపఠనం,మీకు ఇష్టమైనపాటలు వినడానికి ఈసమయాన్ని వాడుకుంటారు. ఈ రోజు మీ జీవిత భాగస్వామి నుంచి మీరు అనుభవించే ప్రేమ జీవితపు కష్టాలను మీరు మర్చిపోయేలా చేస్తుంది. ఈరోజు కొనుగోలుకు సంబంధిచినది.మీరుమీయొక్క ప్రేరణను వదులుకుంటే ,మీరునిజంగా మంచిబట్టలు,చెప్పులు చాలా అవసరము.

లక్కీ సంఖ్య: 1

**వృషభ రాశి..**

మీ శక్తిని స్వీయ అభివృద్ధి ప్రాజెక్ట్ లకి వినియోగించండి అవి మిమ్మల్ని మరింత మెరుగుగా తయారు చేస్తాయి. త్వరగా డబ్బును సంపాదించెయ్యాలని మీకు కోరిక కలుగుతుంది. మీకున్న ఛార్మ్ లతోను, తెలివితేటలతోను జనాలను మీకు కావల్సిన వర్గాన్ని పొందగలుగుతారు. భగ్నప్రేమ మిమల్ని నిరాశకు గురిచేయదు. ఈరాశికి చెందిన పిల్లలు రోజుమొత్తము ఆటలుఆడటానికి మక్కువ చూపుతారు.తల్లితండ్రులు వారిపట్ల జాగురూపకతతో వ్యవహరించాలి,లేనిచో వారికి దెబ్బలుతగిలే ప్రమాదం ఉన్నది. ఈ రోజు మీ జీవిత భాగస్వామి తాలూకు దుష్ప్రవర్తన మీపై బాగా ప్రభావం చూపవచ్చు. బయటవారితో మీయొక్క పూర్తిసమయము గడిపినతరువాత,సాయంత్రం మీయొక్క జీవితభాగస్వామితో గడుపుతారు.

లక్కీ సంఖ్య: 9

**మిథునరాశి..**

మీకు కొద్దిగా శారీరకంగా మానసికంగా బలహీనంగా అనిపించవచ్చును, కొద్దిపాటి విశ్రాంతి, బలవర్ధకమైన ఆహారం, అందితే ఆలస్యంగానైనా కోలుకుంటారుకూడా, మరలా మీ శక్తిని పుంజుకుంటారు. మీరు రోజులంతా ఆర్థికసమస్యలు ఎదురుకున్నప్పటికీ,చివర్లో మీరులాభాలనుచూస్తారు. ప్రపంచంలోని విషయాలు మాట్లాడేటప్పుడు మీరు ప్రేమించే వారితో వివాదాలు రేగకుండా చూసుకొండి. ఎప్పుడూ వెలుగుదిశగా చూడండి, మీ విచక్షణలో తప్పక మార్పు వస్తుంది.ఒక పిక్ నిక్ కి వెళ్ళడం ద్వారా మీ ప్రేమజీవితాన్ని ప్రకాశింప చేసుకోవచ్చును. మీరూపురేఖలను, వ్యక్తిత్వాన్ని, మెరుగు పరుచుకోవడానికి, చేసిన పరిశ్రమ మీకు సంతృప్తిని కలిగిస్తుంది. మనస్పర్థలన్నింటినీ పక్కన పెట్టి మీ భాగస్వామి వచ్చి మీ ఒళ్లో వాలితే జీవితం నిజంగా ఎక్సైటింగ్ గా మారనుంది. మీరుపిల్లలతో ఉండటంవలన మీరు సమయాన్ని మర్చిపోతారు.ఈరోజు కూడా పిల్లలతో గడపటంవలన మీరు ఈ నిజాన్ని తెలుసుకుంటారు.

లక్కీ సంఖ్య: 7

**కర్కాటకరాశి..**

స్వంతంగా మందులు వేసుకోవడం మందులపై ఆధారపడేలాగ చేస్తుంది. ఏమందైనా తీసుకునేటప్పుడు డాక్టరును సంప్రదించండి, లేకపోతే, డ్రగ్ డిపెండెన్సీ అవకాశాలు మరీ హెచ్చుగా ఉంటాయి. ఈరోజు ఎవరైతే కొన్నస్థలాన్ని అమ్మాలనుకుంటున్నారో వారికి మంచిగా కొనేవారు దొరుకుతారు.దీనివలన మీకు బాగా కలసివస్తుంది. భావోద్వేగాలను ఆసరా తీసుకునే వారికి వారి తల్లితండ్రులు సహాయానికి వస్తారు. ఈరోజు ప్రేమలో మీ విచక్షణను వాడండి. డబ్బు,ప్రేమ,కుటుంబం గురించి ఆల్చినచటముమాని,ఆధ్యాత్మికంగా మీయొక్క ఆత్మసంతృప్తికొరకు ఆలోచించండి. వైవాహిక జీవితం పూర్తి అన్యోన్యంగా ఉండాలి.కానీ ఈ రోజు మాత్రం మీకు అంతా పూర్తిగా చక్కగా, పవిత్రంగా సాగిపోతుంది. మీరు ఈరోజు ఒత్తిడికి గురికాకుండా సరైన విశ్రాంతిని తీసుకొనండి.

లక్కీ సంఖ్య: 2

**సింహరాశి..**

మీకు బోలెడంత ఎనర్జీ ఉన్నది, కానీ పని వత్తిడి వత్తిడి, మిమ్మల్ని చిరాకు పడేలాగ చేస్తుంది. ఆర్థిక ఇబ్బందులు రాకుండా ఉండడానికి, మీ బడ్జెట్ కి కట్టుబడి ఉండండి. మీ శ్రీమతితో తగాదా మీకు మానసిక ఆందోళన కలిగిస్తుంది. అనవసరమైన వత్తిడిని పడవలసిన అవసరమేమీలేదు. మనం మార్చలేనివాటిని స్వీకరించడమఏ మనం జీవితంలో నేర్చుకోవలసిన పాఠం. ఒక ప్రియమైన సందేశంవలన మీరోజు అంతా సంతోషంతోను, హాయితోను నిండిపోతుంది. మీరు ఈరోజు టీవీచూడటం , సినిమాచూడటంద్వారా తీరికలేని సమయాన్ని గడుపుతారు.దీనివలన మీరు మీయొక్క ముఖ్యమైన పనులను పూర్తిచేయలేరు. ఈ రోజు మీ వైవాహిక జీవితంలోని అత్యంత గొప్ప రోజుల్లో ఒకటిగా మారనుంది. నిరుద్యోగులు వారికినచ్చిన ఉద్యోగము రావటము చాలాకష్టము.కాబట్టి మీరుమరింత కష్టపడి పనిచేయుట వలన మీరు మంచిఫలితాలు అందుకుంటారు.

లక్కీ సంఖ్య: 9

**కన్యారాశి..**

మీ శ్రీమతితో కుటుంబ సమస్యలు చర్చించండి. ఒకరికొకరు మీ విలువైన కాలాన్ని సన్నిహితంగా మసులుతూ మిమ్మల్ని మీరు ఆవిష్కరించుకొండి, ఆదర్శమైన జంట అనిపించుకొండి. ఇంట్లోని సానుకూల వైబ్రేషన్లను పిల్లలుకూడా అందుకుంటారు ఇంకా ఇంట్లో నెలకొన్న ఆహ్లాదకర మైన ప్రశాంతతను, సామరస్యతను అనుభవిస్తారు. మీరు ఈరోజు ఆర్థిక ప్రయోజనాలను పొందుతారు,కానీవాటిని మీరు దానధర్మాలకు వినియోగిస్తారు.ఇది మీకు మానసిక ఆనందాన్ని కలిగిస్తుంది. వివాహబంధం లోకి అడుగు పెట్టడానికి మంచి సమయం. ఇది మీరోజు, కనుక గట్టిగా కృషి చెయ్యండి, అదృష్టవంతులు మీరే. సరదాలకు, వినోదాలకు మంచి రోజు. వైవాహిక జీవితం గతంలో ఎన్నడూ లేనంత అద్భుతంగా తోస్తోంది ఈ రోజు. మీ విషయాలు ఆసక్తికరంగా అనిపించడానికి, మీరు మీ అనుభవాన్ని అతిశయోక్తి చేయవచ్చు. అలా చేయవద్దని మీకు సలహా ఇస్తారు.

లక్కీ సంఖ్య: 7

**కన్యారాశి..**

మీ శ్రీమతితో కుటుంబ సమస్యలు చర్చించండి. ఒకరికొకరు మీ విలువైన కాలాన్ని సన్నిహితంగా మసులుతూ మిమ్మల్ని మీరు ఆవిష్కరించుకొండి, ఆదర్శమైన జంట అనిపించుకొండి. ఇంట్లోని సానుకూల వైబ్రేషన్లను పిల్లలుకూడా అందుకుంటారు ఇంకా ఇంట్లో నెలకొన్న ఆహ్లాదకర మైన ప్రశాంతతను, సామరస్యతను అనుభవిస్తారు. మీరు ఈరోజు ఆర్థిక ప్రయోజనాలను పొందుతారు,కానీవాటిని మీరు దానధర్మాలకు వినియోగిస్తారు.ఇది మీకు మానసిక ఆనందాన్ని కలిగిస్తుంది. వివాహబంధం లోకి అడుగు పెట్టడానికి మంచి సమయం. ఇది మీరోజు, కనుక గట్టిగా కృషి చెయ్యండి, అదృష్టవంతులు మీరే. సరదాలకు, వినోదాలకు మంచి రోజు. వైవాహిక జీవితం గతంలో ఎన్నడూ లేనంత అద్భుతంగా తోస్తోంది ఈ రోజు. మీ విషయాలు ఆసక్తికరంగా అనిపించడానికి, మీరు మీ అనుభవాన్ని అతిశయోక్తి చేయవచ్చు. అలా చేయవద్దని మీకు సలహా ఇస్తారు.

లక్కీ సంఖ్య: 7

**తులారాశి..**

మీరు తినే ఆహారాలు నియంత్రించండి. బలంగా ఉండడానికి వ్యాయామం చెయ్యండి. మీరు ప్రయాణం చేసి, ఖర్చుపెట్టే మూడ్ లో ఉంటారు, కానీ, మీరలా చేస్తే కనుక, విచారిస్తారు. గృహంలో పరిస్థితులు సమస్యాత్మకంగా ఉంటాయి. మీరు కుటుంబ బాధ్యతలను అశ్రద్ధ చేయడం అంటే, వారి కోపానికి గురికావడమే అవవచ్చును. రేపు అయితే ఆలస్యమవుతుంది, అందుకని మీ చిరకాలంగా కొనసాగుతున్న తగాదాను ఈరోజే పరిష్కరించుకొండి. ఒంటరిగా సమయము గడపటంమంచిది.కానీ మీ మనస్సులో ఉన్నవిషయాలు ఆందోళనకు గురిచేస్తాయి.కాబట్టి మీరు అనుభవముఉన్నవారిని సంప్రదించి వారితోమిసమస్యలను చెప్పుక్కోండి. ఈ రోజు మీ జీవిత భాగస్వామి చర్య వల్ల మీరు బాగా ఇబ్బందికి గురవుతారు. కానీ అది మంచికే జరిగిందని ఆ తర్వాత మీరే గ్రహిస్తారు. ఈరోజు, మీరు ఆరోగ్యంగా ఉండటంచూసి మీకుటుంబసభ్యులు ఆనందంగా ఉంటారు.

లక్కీ సంఖ్య: 1

**వృశ్చికరాశి..**

ఈరోజు మీరు చాలా ఉల్లాసంగా,ఉత్సాహముగా ఉంటారు,మీయొక్క ఆరోగ్యము మీకు పూర్తిగా సహకరిస్తుంది. అనవసర ఖర్చులుపెట్టటం తగ్గించినప్పుడే మీడబ్బు మీకు పనికివస్తుంది. ఈరోజు మీకు ఈవిషయము బాగా అర్థం అవుతుంది. ఈ రోజు ప్రతి ఒక్కరూ మీస్నేహితులుగా ఉండడానికి కోరుకుంటారు.- మరింకా మీరుకూడా సంతోషంగా ఒప్పుకుంటారు. మీ కలలు, వాస్తవాలు ప్రేమ తాలూకు అద్భుతానందంలో పరస్పరం కలగలిసిపోతాయీ రోజు. ఈరాశికి చెందినవారు ఈరోజు ఇతరులను కాలవటముకంటే ఒంటరిగా ఉండేందుకే ఇష్టపడతారు.మీరు ఖాళి సమయాన్ని ఇల్లు శుభ్రపరచుకోడానికి కేటాయిస్తారు. మీ జీవిత భాగస్వామితో కలిసి ఓ అద్భుతమైన రోజుగా ఈ రోజు మిగిలిపోనుంది. కుటుంబంలోనివారు మంచి రుచికరమైన ఆహారపదార్థాలు చేయుటద్వారా మీరు వాటియొక్క ప్రాముఖ్యతను తెలుసుకుంటారు.

లక్కీ సంఖ్య: 3

**ధనుస్సురాశి..**

మీరు సేదతీరగల రోజు. శరీరానికి నూనె మర్దనా చేయించుకుని కండరాలకు విశ్రాంతిని కలిగించండి. ఈరోజు డబ్బు విపరీతంగా ఖర్చుఅవుతుంది.మీరు ఆర్థికంగా కూడా ఇబ్బందులు ఎదురుకుంటారు. పోస్ట్ ద్వారా అందిన ఒక వార్త, కుటుంబం అంతటికీ సంతోషాన్ని కలిగించగలదు. ఎంతో జాగ్రత్తను చూపే మరియు అర్థం చేసుకునే స్నేహితుని కలుస్తారు. ఈరాశికి చెందినవారు వారి ఖాళిసమయములో సమస్యలకు తగినపరిష్కారము ఆలోచిస్తారు. మిమ్మల్ని సంతోషపెట్టేందుకు మీ జీవిత భాగస్వామి ఈ రోజు అన్ని ప్రయత్నాలూ చేస్తారు. వారాంతంలో కుటుంబంతోకలిసి షాపింగ్ చేసేఅవకాశాలు ఉన్నవి.అవసరానికిమించి ఖర్చుపెట్టే సూచనలు ఉన్నవి.

లక్కీ సంఖ్య: 9

**మకరరాశి..**

మీ నమ్మకం, మరియు శక్తి, ఈరోజు బాగా ఎక్కువ ఉంటాయి. మీరు డబ్బుని ఇతరదేశాలలో స్థలాలమీద పెట్టుబడి పెట్టివుంటే అవి ఈరోజు అమ్ముడుపోతాయి. దీనివలన మీకు మంచి లాభలు ఉంటాయి. ప్రేమ స్నేహం బంధం ఎదుగుతాయి. ప్రేమ సంబంధమైన విషయాలు మీ సంతోషానికి మరింత మసాలా చేకూరుతుంది. మీభాగస్వామి మీతోకలసి సమయాన్నిగడపాలనుకుంటారు.కానీ మీరు వారికోర్కెలను తీర్చలేరు.ఇదివారియొక్క విచారానికి కారణము అవుతుంది.మిరువారియొక్క చికాకును ప్రస్ఫుటంగా తెలుసుకొనగలరు. ఈ రోజు మీ జీవిత భాగస్వామి ఎంతో ఎనర్జీతో, ప్రేమతో కన్పిస్తారు. ఈరోజు మీరు మీయొక్క వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోడానికి సమయమును కేటాయిస్తారు

లక్కీ సంఖ్య: 9

**కుంభరాశి..**

మీకు అదనంగా మిగిలన సమయంలో, మీరు మీ అభిరుచులకు అనుగుణంగా లేదా స్నేహితులతోనో గడపండి, మీకు బాగా నచ్చే పని చెయ్యండి. మీరు మీభాగస్వామియొక్క అనారోగ్యము కొరకు ధనాన్ని ఖర్చుపెడతారు.,అయినప్పటికీ మీరు దిగులుచెందాల్సిన పనిలేదు,ఎప్పటినుండో పొదుపుచేస్తున ధనము ఈరోజు మీచేతికి వస్తుంది. మీలో కొద్దిమంది, ఆభరణాలు కానీ, గృహోపకరణాలు కానీ కొనుగోలు చేస్తారు. ప్రేమలో మునిగిన వారికి ఆ ప్రేమ తాలూకు సంగీతం రోజంతా నిరంతరాయంగా విన్పిస్తూనే ఉంటుంది. ఈ ప్రపంచపు మిగతా అన్ని పాటలనూ మీరు మర్చిపోయేలా చేసే ప్రేమ సంగీతాన్ని ఈ రోజు చెవుల నిండా వింటారు. పన్ను మరియు బీమా విషయాలు కొంత ధ్యాసను కోరుతాయి. మీకు మీ శ్రీమతికి మధ్యన అభిప్రాయ భేదాలు టెన్షన్లు ఇక త్వరగా పెరిగిపోవడానికి అవకాశాలు చాలా హెచ్చుగా ఉన్నాయి. అది మీ దీర్ఘకాలిక బంధాలకు చేటు కలిగించవచ్చును. అదిమంచిది కాకపోవచ్చును. మీగురించి ఇతరులు ఏమాలోచిస్తున్నారు,ఏమనుకుంటున్నారో ఆలోచించకండి.మీరు సరైననిర్ణయాలు తీసుకుంటున్నారోలేదో చుసుకోండి,ఏది మీదారిలోకి రాదు.

లక్కీ సంఖ్య: 6

**మీనరాశి..**

ఒక స్నేహితుని నుండి అందిన ప్రశంస మీకు ఆనందదాయకం కాగలదు. తాము సూర్యుని వేడిమిని భరిస్తూకూడా, ఇతరులకి నీడనిచ్చే వృక్షాల లాగ, మీరు మీ జీవితాన్ని,మలుచుకున్నారు కనుక ఈ మెప్పు లభించింది. ఒక క్రొత్త ఆర్థిక ఒప్పందం ఒక కొలిక్కి వచ్చి, ధనం తాజాగా ప్రవహి చగలదు. మీపిల్లలకోసం ఏదైనా ప్రత్యేకంగా ప్లాన్ చెయ్యండి. వాస్తవానికి దగ్గరగా ఉండేటట్లు మాత్రం చూసుకొండి. అలాగైతే మీరు దానిని సాధించడానికి/అమలు చెయ్యడానికి వీలవుతుంది. మీ భవిష్యత్ తరాలు మీ బహుమతిని ఎప్పటికీ గుర్తుంచుకుంటాయి. రొమాన్స్- మీ మనసుని హృదయాన్ని పరిపాలిస్తుంది. ఈరోజు, కారణములేకుండా ఇతరులతో మీరు వాగ్వివాదానికి దిగుతారు.ఇది మీయొక్క మూడును చెడగొడుతుంది,మీసమయాన్నికూడా వృధా చేస్తుంది. ఈ రోజు మీ జీవిత భాగస్వామితో మీరు చక్కని ముచ్చట్లలో మునిగి తేలతారు. మీరు పరస్పరం ఎంతగా ప్రేమించుకుంటున్నదీ ఈ రోజు తెలుసుకుంటారు. మీయొక్క ఆరోగ్యపరమైన విషయంలో పరిగెత్తడము అనేది చాలామంచివిషయము.ఇందులోగొప్పవిషయముఏంటిఅంటే ఇది మీకు ఉచితము మరియు ఇంతకంటే ఉత్తమమైన వ్యాయామము ఇంకోటిలేదు.

లక్కీ సంఖ్య: 4



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం



కాళ్లకల్లో సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నాయకులు

- కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్
- ఢిల్లీలో బీజేపీ విజయంతో కాళ్లకల్‌లో సంబురాలు

**మనోహరాబాద్, ఫిబ్రవరి 8, సిరి న్యూస్:** శనివారం వెలువడిన ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో బిజెపి జెండా ఎగరవేసిందని దీని ఫలితాలతో రాబోయే రేపటి కి తెలంగాణలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ గల్లీలలో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయమని రాష్ట్ర సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు, మనోహరాబాద్ మండలం కాళ్లకల్ మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం కాళ్లకల్ లో ఆయన ఆధ్వర్యంలో బిజెపి నాయ టకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు.దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం ప్రపంచంలో పేరు ప్రఖ్యాతలు గడిచిందని గుర్తు చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్లే ఢిల్లీ అభివృద్ధి చెందని నమ్మకంతో అక్కడి ప్రజలు బిజెపిని గెలిపించారన్నారు. అవినీతి అక్రమాలలో, లిక్కర్స్ కామ్‌లో కూరుకుపోయిన ఆప్ పార్టీని ప్రజలు తిరస్కరించారన్నారు.ఢిల్లీలో బిజెపి గెలవడం భారతదేశ ఖ్యాతి పెరిగిందని తెలిపారు. తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొంది సత్తా చాటుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో నాయకులు నరేందర్ చారి, రాజా మాజీ ఎంపీటీసీ లావణ్య, కృష్ణ, ప్రభాకర్ గౌడ్ లతోపాటు పరుగులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుస్థిర పాలన, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం





**శంకరంపేట, ఫిబ్రవరి 8(సిరి న్యూస్):** భారతదేశ అభివృద్ధి, సుస్థిర పాలన భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోనం విఠల్ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలు గెలుచు కోవడంతో శనివారం బిజెపి పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే అగ్రగామి దేశం గా నిలుస్తుందని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రజలు బిజెపికి అధికారం ఇవ్వడంతో అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు బండల శ్రావణ్ కుమార్, మంగలి కృష్ణ, బిజె వై ఎమ్ అధ్యక్షులు బుగుడాల కృష్ణ, టెంకటి మాజీ సర్పంచ్ సుధాకర్.. రాజు పటేల్ సురేష్, ఆంజనేయులు, వెంకటేశం, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల సంబురాలు



**సదాశివపేట, ఫిబ్రవరి 8 ,సిరి న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో 20 సంవత్సరాలకు బిజెపి అధికారంలోకి రావడానికి సంతోషిస్తూ సదాశివపేట బిజెపి నాయకులు స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ కోవూరు సంగమేశ్వర్, సదాశివపేట మున్సిపల్ మాజీవైస్ చైర్మన్ తోట చంద్రశేఖర్ లు మాట్లాడుతూ కేజ్రీవాల్ కు ఢిల్లీ ప్రజలు ఇచ్చి న అవకాశాన్ని దుర్వినియోగం చేసి, అవినీతికి పాల్పడిన కేజ్రీవాల్‌కు ఢిల్లీ ప్రజలు తగిన బుద్ధి చెప్పారు. లిక్కర్స్ స్కాం లో ఢిల్లీ జైలులో ఊసలు లెక్కపెట్టి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్, మనిషి సిసోడియాకు పట్టిన గతే తెలంగాణలో కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవితలకు పడుతుందని, తెలంగాణలో కాం గ్రెస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ కుటుంబాన్ని జైల్లో పెట్టిస్తామన్న ముఖ్యమంత్రి, కాలేశ్వరంలో జరిగిన అవినీతి మీద కమిషన్ వేసి చేతులు దులుపుకున్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ టీచర్ ఎమ్మెల్సీ లో అభ్యర్థులను పెట్టకుండా పరోక్షంగా కాంగ్రెస్ ను బలపరుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీశైలం యాదవ్, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యు లు శ్రీకాంత్ రాజ్, కృష్ణ గౌడ్, పోల వెంకటేశం, మాజీ మండల అధ్యక్షులు అంబదాస్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విజయోత్సవ సంబరాలు



**జిన్నారం, ఫిబ్రవరి 8 సిరి న్యూస్ :** జిన్నారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించిన సందర్భంగా జిన్నారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా జిన్నారం మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ సూపర్ పాలన విజయం సాధించాయని కొనియాడారు ఢిల్లీలో ప్రజలు అవినీతి నాయకులను తరిమికొట్టారని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి జిల్లా నాయకుడు నర్సింగరావు రాజిరెడ్డి బుక్కా బిక్షపతి నాయకులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి వేడుకలకు ఆహ్వానం

**చేగుంట, ఫిబ్రవరి 8, సిరి న్యూస్ :**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 14న నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డికి తన క్యాంప్ ఆఫీసులో ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**మనోహరాబాద్ , ఫిబ్రవరి8, సిరిన్యూస్:** మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే గురువులై తోటి విద్యార్థులకు పాఠాలు చక్కగా బోధించారు. శనివారం స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. స్వయం పరిపాలన దనోత్సవం లో భాగంగా డిఈవో గా వేణు, ఎంఈఓ గా వైష్ణవ, హెచ్ఎం గా రుషిక లు వ్యవహరించారు. చక్కగా బోధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఎం కృపాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వే డబ్బుల కోసం ఉపాధ్యాయుల ఎదురుచూపులు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8 ( సిరి న్యూస్ ):** సంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో భాగంగా ఉపాధ్యాయుడు విధులు నిర్వహించారు. ఎన్ యుమారేటర్లకు డబ్బులు చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. సరే ప్రిపేర్ అయినప్పటికీ ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని అన్నారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎన్యుమరేటర్లకు త్వరగా డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇతర జిల్లాల్లో డబ్బులు చెల్లించినప్పటికీ ఒక సంగారెడ్డి జిల్లాలో మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అధికారులు కావాలనే కాలయాపన చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో మళ్లీ డ్యూటీ చేయాలన్న చేయలేమంటూ వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఘనంగా శ్రీరామలింగ చౌడేశ్వరి మందిరం 26వ వార్షికోత్సవం

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట, ఫిబ్రవరి 8 సిరి న్యూస్ :** సదాశివపేట పట్టణం హట్కర్ పేట లో వెలసిన శ్రీ రామలింగ చౌడేశ్వరి మందిరం 26 వార్షికోత్సవం సందర్భంగా ఉదయం సమాజ సభ్యుల ఆధ్వర్యంలో గోపూజ ధ్వజారోహణం , మరియు పట్టణ పుర వీధుల గుండా అమ్మవారి ఆభరణాల ఊరేగింపు తో పాటు మహిళలచే కళాశాల ఊరేగింపు నిర్వహించారు. తదనంతరం తంగడపల్లి ఆశ్రమ అప్పగారు శ్రీ శ్రీ శివాయోగి శివాచారుల పాదపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి, పాడిపంటలతో సశ్యామలంగా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**నారాయణఖేడ్,ఫిబ్రవరి 8 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా కలెక్టర్,అదనపు కలెక్టర్,జిల్లా విద్యాధికారి,మండల విద్యాధికారిగా వ్యవహారించారు. కలెక్టర్ గా ఉర్దూ మీడియంకు చెందిన కైకషా అంజుమ్,అదనపు కలెక్టర్ గా ఇంగ్లిష్ మీడియంకు చెందిన బింధు,జిల్లా విద్యాధికారిగా తెలుగు మీడియంకు చెందిన ఎం.నందిని,మండల విద్యాధికారిగా అయేషా సుల్తానా,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా తెలుగు మీడియంకు చెందిన ఎం.ఐశ్వర్యలు వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదవరెడ్డి,పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా బంద్

**రామయంపేట, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్) :** రామాయంపేట మండలంలో ఆదివారం నాడు 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని రామాయంపేట ట్రాన్స్ కో ఏఈ తిరుపతిరెడ్డి తెలిపారు. అందుకోసం రామాయంపేట పట్టణంతో పాటు కోమటిపల్లి,గోల్పర్తి, దామర చెరువు, వెంకటాపూర్, అక్కన్నపేట గ్రామాల ప్రజలకు వ్యవసాయదారుల బోరు మోటార్లకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 3:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు.దీనికి సబ్ స్టేషన్ పరిధిలో రామాయంపేట పట్టణంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు రైతులు పూర్తిస్థాయిలో విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన తెలియపరచారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం





- సంక్షేమం పాఠశాల వసతి గృహాలలో మెనూను పకడ్బందీగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 8, సిరి న్యూస్ :** అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల వసతి గృహంలో శుక్రవారం రాత్రి బస చేసిన కలెక్టర్ శనివారం ఉదయం అల్పాహారం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. మెనూ బాగుంది అన్నారు అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన ఎలా ఉంది. సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచి గుణాత్మక విద్య అందించి కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని లక్ష్యం సాధన దిశగా ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని విద్యార్థులు వారి ఆరోగ్యం ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, గిరిజన గురుకుల. వసతి గృహ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా క్రికెట్ లీగ్ పోటీలు





**సంగారెడ్డి, ఫిబ్రవరి 8 ( సిరి న్యూస్) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. తెలంగాణ పలు జిల్లాల నుండి డాక్టర్ల టీంలు ఈ పోటీలలో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆరోగ్యం కోసం పాటుపడే డాక్టర్ల ఆరోగ్యం కోసం క్రికెట్ పోటీలు దోహద పడతాయని అన్నారు.చాలా మంచి ఆలోచనతో ఈ పోటీలు పెట్టారని ఐఎంఏ సభ్యులను ప్రశంసించారు. శివసేనా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది అన్నారు. ఆరోగ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. ఇలాంటి క్రీడలు ఎప్పుడు నిర్వహించిన తమ తోడ్పాటు ఉంటుంది అన్నారు. టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలు సంగారెడ్డిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. డాక్టర్లు ఆరోగ్య సమాజం చాలా కష్టపడతారు వారికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎం ఎ అధ్యక్షులు డా, కిరణ్ ప్రధాన కార్యదర్శి మాజీ గ్రంధాలయా చైర్మన్ తోపాజి అనంత్ కిషన్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్ నాయక్ కంది మండలపార్టీ అధ్యక్షులు మోతి లాల్ యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సంబరాలు



**రామయంపేట, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్) :** ఢిల్లీఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించడం పట్ల రామాయంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రధాన రహదారిపై టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కనివిని ఎరగని రీతిలో ఢిల్లీ కోటపై కాషాయం జెండా ఎగురవేయడం జరిగిందన్నారు. మా నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్ 48 సీట్లతో ఒక ప్రభంజనం సృష్టించిందన్నారు. పేద బడుగు బలహీన వర్గాల యొక్క అభ్యున్నతి ధ్యేయంగా మధ్య తరగతి ఉద్యోగులే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశ పెట్టిన మోడీకి శనివారం ఢిల్లీ ఎన్నికలు గిఫ్ట్ గా భావిస్తున్నామన్నారు. తెలంగాణ లో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి వార్డ్ మెంబర్లను గెలిపించి ఎన్నో రోజులుగా భారతీయ జనతా పార్టీ నాయకులు కండువాలను నమ్ముకొని పార్టీ జెండాను భుజాన మోసి ఉన్న నాయ కులకు అండగా నిలుస్తామన్నారు.

ఈ కార్యక్రమం లో పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

# కాటేజీల నిర్మాణం వేగవంతం చేయాలి





- నిర్దేశిత గడువు లోపు పూర్తి చేయాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్

**నర్సాపూర్, ఫిబ్రవరి 8, (సిరి న్యూస్):** నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ సమీపంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యాటకుల కోసం నిర్మిస్తున్న కాటేజీ నిర్మాణ పనులను కలెక్టర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ లతో కలిసి శనివారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పర్యాటక



ప్రాంతంగా విరాజిల్లుతూ ప్రకృతి రమణీయతను ఆకలింపు చేసుకుని పర్యాటకుల మదిని ఆకర్షించే చూడచక్కని ప్రదేశాలు కలవన్నారు. ఇందులో అర్బన్ ఫారెస్ట్ పార్క్ చూడ చక్కని ప్రదేశము పర్యాటకుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని కాటేజీలు నిర్మాణం చేస్తే ఆదాయ మార్గాలు ఉంటాయన్నారు. మొత్తం 32 కాటేజీలు నిర్మాణం చేపట్టగా ప్రస్తుతం పది కాటేజీలు నిర్మాణం పూర్తి చేసుకుని సిద్ధంగా ఉన్నాయన్నారు. 22 నూతనంగా వివిధ దశలలోనిర్మాణంలోఉన్నాయి.నిర్దేశితగడువు లోపు పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి లత, సంబంధిత అటవీ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్

**రామాయంపేట, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని డిసిహెచ్ఎస్ డాక్టర్ శివదయాల్ శనివారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఫ్రీజర్ బాక్స్ పనిచేస్తున్నాయా లేదా ఎలాంటి సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడం కోసం మెదక్ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాను ఆసుపత్రిని సందర్శించినట్లు తెలిపారు. అదే విధంగా ఆసుపత్రిలో అవుట్ పేషెంట్ల మరియు ఇన్ పేషెంట్ల పూర్తి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు సరైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆస్పత్రిలో డాక్టర్లు గైర్హాజర్ కాకుండా



విధులు నిర్వహిస్తున్నారా అన్న విషయాలపై ఆయన ఆరా తీశారు.ఆసుపత్రిలో వైద్యులు 24 గంటలు సరిగ్గా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ లింబాద్రి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో చేగుంటలో సంబరాలు



**చేగుంట , ఫిబ్రవరి 8 సిరి న్యూస్:** ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని చేగుంట మండల అధ్యక్షుడు చింతల భూపాల్ఆ నందాన్ని వ్యక్తం చేశారు. ఢిల్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించడంతో మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చింతల భూపాల్ కార్యకర్తలను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.అవినీతి అమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ఓటర్లు వారి చీపురుతోనే ఊడ్చేశారన్నారు. కేజ్రీవాల్ అవినీతిపరుడు అని గుర్తించి ఢిల్లీ ఓటర్లు వారిని ఢిల్లీ పీఠం నుంచి దొబ్బేసి..ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వ విధానాలకు ఆకర్షితులై ఢిల్లీ పీఠం ఎక్కించారన్నారు. ఇక కాంగ్రెస్ దేశంలో ప్రజలకు వ్యతిరేకంగా పోరాటాలు, ప్రజలకు అవసరం లేని మాటలు, ప్రజలు ఇక నమ్మరు అనే విషయం తేటతెల్లమైందన్నారు. . ఇక మన రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా బిజెపి విజయ దుందుభి మోగించాలని, సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పిటిసి,ఎన్నికలలో అత్యధిక సీట్లు గెలుచుకునే దిశగా ప్రయత్నం చేయాలని, సమైక్య భావనతో అందరం కలిసి పోరాడి మెజార్టీ సీట్లు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు కరణం గణేష్ రవి కుమార్, అసెంబ్లీ కో కన్వీనర్ గోవింద్ కృష్ణ, ఉపాధ్యక్షులు మేకల రమేష్ ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింలు , బాహుబలి నాగరాజు, సీనియర్ నాయకులు రఘువీర్ , వేణు బిక్షపతి, సత్యం, సోమ సురేష్పాల్గొన్నారు.

**అంబరాన్నంటిన బిజెపి సంబరాలు**

**కొల్చారం, ఫిబ్రవరి 8 సిరి న్యూస్:** కొల్చారం మండలం పరిధిలోని అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రమైన కొల్చారం రంగంపేట చిన్నగనాపూర్ తదితర గ్రామాలలో దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ భారీ మెజారిటీతో గెలవడంతో కొల్చారం మండలం బిజెపి మండల అధ్యక్షులు పంతులు హరీష్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి. మెదక్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ రానున్న రోజుల్లో అన్ని రాష్ట్రాలలో జై కేతనం ఎగురవేస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరిగితే ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ పెద్ద సంఖ్యలో గెలుపు పై భీమా వ్యక్తం చేశారు

# రేపు ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్) :** ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ సోమవారం నిర్వహిండం లేదని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు . జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, త్వరలో నోటిఫికేషన్ విడుదల కానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు ఎన్నికల విధి నిర్వహణలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని ఒక ప్రకటనలో కోరారు.

# విద్యార్థులు స్మార్ట్ ఫోన్‌లకు బానిసలు కావద్దు: ఎస్ఐ



**పెద్ద శంకరం పేట, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్):** విద్యార్థులు స్మార్ట్ ఫోన్ కు బానిసలు కావద్దని పెద్ద శంకరం పేట ఎస్ ఐ శంకర్ అన్నారు. శనివారం నాడు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ జిల్లా మేలుకొలుపు పోలీస్ కళాబృందం పెద్ద శంకరంపేట లోని సంస్కార్ విద్యాలయంలో మేలుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేట ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు వారి వ్యక్తిగత వికాసానికి అవసరమయ్యే ఆహారపు అలవాట్లు నేర్చుకోవాలని, అలాగే సోషల్ మీడియాలో విషయాలను గమనిస్తూ సైబర్ నేరగాల్ల నుండి అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్ లను జాగ్రత్తగా వాడాలని సూచించారు. పోలీసులు సమాజాన్ని రక్షించడమే కాదు సమ సమాజ మార్గదర్శకులు అని, విద్యార్థులకు మంచి స్నేహితులని వివరించారు. ఈ కార్యక్రమంలో మేలుకొలుపు కళాబృందం, కోఆర్డినేటర్ ఏఎస్ఐ సురేందర్, ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ రాములు, పాఠశాల కరస్పాండెంట్ సీతారాం రావు దేశ్పాండే విద్యార్థులు పాల్గొన్నారు.



# బీజేపీ సంబరాలు



**హత్నూర, ఫిబ్రవరి 8 సిరి న్యూస్ :** ఢిల్లీలో భారీ విజయం సాధించడంతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తాలో టపాకాయలు కాల్చి ఆర్టీసి ప్రయాణికులకు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నాగప్రభు గౌడ్ మాట్లాడుతూ బీజేపీ,నరేంద్ర మోడీ నాయకత్వానికి తిరుగులేదని అవినీతి రహిత పరిపాలన బీజేపీ వల్లనే సాధ్యం అవుతుందని అందువల్లనే ఆమ్ ఆద్మీ పార్టీ చీపురు కట్టతో పరిశుభ్రం చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బిట్ల మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు రాజ మల్ల రెడ్డి ,అసెంబ్లీ కోకన్వీనర్ ఎర్ర సతీష్ఎస్సీ మోర్చా నాయకులు కమలాకర్ శంకర్ బీజేపీ మండల నాయకులు హన్మంత్ తోట రాజు ,రాజేష్ నాగరాజు గౌడ్, మల్లేష్ యాదవ్ మల్లేష్ ,సాయిరాం నాగరత్నం గ్రౌండ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కొడకాంచి జాతర



**జిన్నారం, ఫిబ్రవరి 8 సిరి న్యూస్:** జిన్నారం మండలం కొడకాంచి గ్రామశివారులోని శ్రీ ఆదినారాయణ స్వామి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జాతర మహోత్సవానికి చుట్టు పక్కల గ్రామాలలో నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారి దివ్య రథోత్సవాన్ని ఆలయ అర్చకులు గ్రామ భక్తులు ఊరేగించారు. స్వామి వారి జాతర ఉత్సవాలకు కాంగ్రెస్ టిఆర్ఎస్ వివిధ పార్టీ నాయకులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతోని ఉండాలని రాష్ట్ర ప్రజలను చల్లంగా చూడాలని కోరుకున్నారు అదేవిధంగా ట్రస్ట్ ఫౌండర్ అధ్యక్షులు అల్లాని రామోజీరావు భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. జాతర ఉత్సవాలకు పార్టీలకు అతీతంగా నాయకులు భక్తులు పాల్గొన్నారు



# మల్లికార్జున స్వామికి పూజలు



**ఐడిఏ బొల్లారం,ఫిబ్రవరి 8 సిరి న్యూస్ :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం బొల్లారంలోని మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఆలయ ధర్మకర్త వి చంద్రారెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నారాయణరెడ్డి యాదిరెడ్డి, వేణు పాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బొల్లారం మున్సిపాలిటీలో మల్లికార్జున స్వామి జాతరతో పండగ వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరూ స్వామి వారి జాతరలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ తెలిపింది.

# హాల్లో నేనండీ.. నిఘా నేత్రాన్ని..
# వినియోగంలోకి తీసుకురండి





**గుమ్మడిదల, ఫిబ్రవరి 8 న్యూస్ :** హాలో నేనండి.. నిఘానిత్రాన్ని, నన్ను వినియోగం లోకి తీసుకురండి నేను వినియోగంలోకి వస్తే నిజాలను నిర్భయంగా పట్టేస్తాను. ప్రధాన రహదారి గుండా జరిగే ప్రమాదాలను అలాగే నిర్బంధించి చూపిస్తాను. లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నన్ను ఎందుకు పనికిరాకుండా కరెంటు పోల్లకు కట్టేశారు. అన్నారం నుండి గుమ్మడిదల వరకు మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారి గుండా సీసీ కెమెరాలను గతంలో ఏర్పాటు చేశారు ప్రస్తుతం వాటిని పట్టించుకునే వారు లేక నిరుపయోగంగా మారినాయి. లక్షల్లో డబ్బు వృధా అయిపోయింది. ఇకనైనా నన్ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రయాణికులకు, ప్రజలకు మేలు జరిగే విధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

# బీసీ సంఘాలతో సమావేశం

### పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



**నారాయణఖేడ్ ఫిబ్రవరి 8 సిరి న్యూస్:** సచివాలయంలో బీసీ సంఘాలు,బీసీమేధావులతోసమావేశంజరిగింది.ఈసమావేశంలో ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్,ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్, ప్రభుత్వ సలహాదారు కే.కేశ వరావు బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్,బీసీకమిషన్సభ్యులు,ఎమ్మెల్యేవీర్లపల్లిశంకర్,మాజీఎంపీ అంజన్ కుమార్ యాదవ్,, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,ఎంబిసికార్పొరేషన్ జ్ఞానేశ్వర్, ఖనిజాభివృద్ధిసంస్థకార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమూర్తి, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, పలువురు బీసీ సంఘం నేతలు ,ప్రొఫెసర్లు పాల్గొన్నరు. కుల గణన నివేదిక పై బీసీ సంఘాలు,బీసీ మేధావులతో చర్చకొనసాగింది.

# జోరుగా ఇటుక బట్టీల వ్యాపారం






- విలువైన చెట్లను నరికి బట్టీలకు అమ్ముకుంటున్నా చోద్యం చూస్తున్న అధికారులు
- అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించని వైనం
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ దారులు
- ఇప్పటికే 8 లక్షల విలువచేసే చెట్ల నరికివేత

**సంగారెడ్డి, ఫిబ్రవరి 8(సిరి న్యూస్):** సంగారెడ్డి పరిసర ప్రాంతాల్లోనూ జోరుగా ఇటుక పట్టిన వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. హనుమాన్ నగర్, దాసు గడ్డ తండా, లో కూడా ఎవరి అనుమతి లేకుండా ఇటుక బట్టీల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులను దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకునే పాపాన పోలేదు. ప్రత్యేక అధికారుల పాలనలో లక్షలు విలువ చేసే చెట్లను నరికివేసి పర్యావరణాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నట్లే అనిపిస్తుంది. ఈవిషయంపై కుల్భాగూర్ పంచాయతీ సెక్రటరీ, శారద మాట్లాడుతూ మా పర్మిషన్ లేకుండానే చెట్లను కొట్టివేస్తున్నారని, అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. చివరికి ఆ చెట్టును కొట్టేసిన కూడా జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లిన ఇప్పటికీ అధికారులు స్పందించలేదు. ఫారెస్ట్ అధికారులను సంప్రదించగా,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, దేవీలాల్ పర్మిషన్ తీసుకోకుండా ఎవరు కూడా చెట్లను నరకడానికి వీలు లేదు గ్రామపంచాయతీ సెక్రటరీ లేదా మా పర్మిషన్ తీసుకోవాలి, లేదంటే సెల్ఫ్ డిక్లరేషన్ లో అప్లికేషన్ పెట్టి సాంక్షన్ అయ్యాక చెట్టు వారిదైతే మాత్రమే కొట్టి వేయాలి. లేదంటే వారిపైకేసు పెడతాము అని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. సంఘటన జరిగి రెండు రోజులు గడిచినా కూడా ఇప్పటికీ ఏ ఒక అధికారి స్పందించక పోవడం అధికారుల పనితీరు కు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. జిల్లా పం చాయతీ అధికారి మాత్రం, హరితహారం, మొక్కల గురించి మాట్లాడుతున్నారు కానీ కొట్టి వేసిన చెట్లను గురించి మాత్రం మాట దాటి వేస్తున్నారు. ఒక చెట్టు పెరగాలి అన్న 20 సంవత్సరాలు అయినా పడుతుంది. అలాంటిది క్షణాల్లో వేప చెట్టును నరికి వేయడం గ్రామంలో చర్చనీయాంశమైంది. 15రోజుల క్రితమే ఐదు ట్రాక్టర్ల చెట్ల ను కొందరు గ్రామస్తులు అమ్ముకోగా, ఒక ట్రాక్టర్లు మాత్రం ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మళ్లీ ఐదు రోజుల్లోనే వదిలేశారు.